# వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

**భారత్ బంద్‌కు మద్దతుగా ఓయూ ధర్నాలో అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల లింగస్వామి**



ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మాట్లాడుతున్న అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల లింగస్వామి, ఓయూ అధ్యక్షుడు నామ సైదులు, తదితరులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 21: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఖండిస్తూ వివిధ సంఘాలు భారత్‌బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా) ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నా నిర్వహించారు. అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు ఆధ్వర్యంలో మెయిన్ లైబ్రెరీ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల లింగస్వామి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ సాకుతో కులాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలనే దురుద్దేశంతో బీజేపీ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. రిజర్వేషన్ల వర్గీకరణ, క్రిమీలేయర్ అంటూ రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రకు బీజేపీ తెరలేపిందని ఆరోపించారు. మాల వ్యతిరేక విధానాలు పాటిస్తున్న బీజేపీని మాల ద్రోహిగా ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలనుకుంటే ఆర్టికల్ 341 సవరించి, పార్లమెంట్లు బిల్లు ప్రవేశపెట్టాలని సూచించారు. అలా కాకుండా రాష్ట్రాలకు అధికారాన్ని ఇస్తే పాలకులు తమకు అనుకూలంగా కులాలకు పట్టం కట్టి, మిగిలిన కులాలను అణిచివేసే ప్రమాదముందని అనుమానం వ్యక్తం చేశారు. సుప్రీం తీర్పును తక్షణమే పునః స్సమీక్షించాలని కోరారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో హైదరాబాద్‌ను అష్టదిగ్బంధనం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాలల సత్తా ఏమిటో చూపిస్తామని లింగస్వామి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంసా నాయకులు రాహుల్, సురేశ్, శంకర్, నవీన్, రఘు, సుధాకర్, మహేశ్, రాకేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సంపదకు కేరాఫ్ సీనియర్ సిటిజన్స్



బంజారాకాలనీలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రామకృష్ణ, కాలనీ ప్రధాన కార్యదర్శి వైవీ రావు తదితరులు

బొల్లారం, ఆగస్టు 21: సీనియర్ సిటిజన్స్ జ్ఞానం, సంపద, సంస్కృతి, సంప్రదాయాలను ఒక తరం నుంచి మరొక తరానికి పంచుతారని బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ అన్నారు. బుధవారం కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరి బంజారా కాలనీలో సీనియర్ సిటిజన్స్ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రామకృష్ణ హాజరై జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. శారీరకంగా బలహీనంగా ఉన్న వ్యకుల కోసం ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మొబిలిటీ ఇండియా సంస్థ ప్రతినిధులు సీనియర్ సిటిజన్స్ హక్కులు, విధులతో పాటు వివిధ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఎండీ అస్లాం, ప్రధాన కార్యదర్శి వైవీ రావు, మొబిలిటీ ఇండియా ప్రతినిధి రాజు, వివిధ కాలనీలవాసులు లింగమూర్తి, బోస్, చిన్నికృష్ణ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ పీజీ పరీక్షలు వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 21: ఓయూ పరిధిలోని అన్ని పీజీ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ, ఎంఏ, ఎమ్‌కాం, ఎంకామ్ (ఐఎస్), ఎంఎస్‌డబ్ల్యూ, ఎంలిబ్ఐఎస్సీ, ఎంజేఅండ్ఎంసీ తదితర కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను వచ్చే నెల 4 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించినప్పటికీ, యూజీసీ నెట్, టీజీ – సెట్ పరీక్షల నేపథ్యంలో వాటిని వాయిదా వేసినట్లు చెప్పారు. పరీక్షలు తిరిగి నిర్వహించే తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు.

### లా కోర్సుల రీవాల్యుయేషన్ దరఖాస్తుల గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 21: ఓయూ పరిధిలోని వివిధ లా కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్ దరఖాస్తుల గడువును పొడిగించినట్లు ప్రొఫెసర్ రాములు తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీ, మూడేళ్ల ఎల్ఎల్‌బీ ఆనర్స్ కోర్సుల ఆరో సెమిస్టర్ రెగ్యులర్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీకాం, ఎల్ఎల్‌బీ కోర్సుల పదో సెమిస్టర్ రెగ్యులర్ ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని, ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి ఈనెల 17వరకు స్వీకరించినట్లు చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 23వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

### ఎంపీఈడీ పరీక్ష ఫలితాల విడుదల

ఓయూ పరిధిలోని ఎంపీఈడీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీఈడీ రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఫలితాలను వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచారు.

## శిథిలావస్థ ఇండ్లలో ఉండలేం


ఐడీహెచ్‌కాలనీ ఇండ్ల సమస్యలపై ఎమ్మెల్యే తలసానికి వివరిస్తున్న బాధితులు

బన్సీలాల్‌పేట్, ఆగస్టు 21: న్యూబోయిగూడలోని ఐడీహెచ్‌కాలనీలో శిథిలావస్థకు చేరిన పదో నంబర్ బ్లాక్‌లో స్లాబు పెచ్చులు ఊడిపడుతున్నదని బాధితులు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. 20 ఏండ్ల క్రితం నిర్మించిన భవనాలు నాణ్యత లేక శిథిలావస్థకు చేరాయని ఆరోపించారు. 36 కుటుంబాలు బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నాయని, ఇటీవల కురిసిన వానలకు ఇండ్లలోకి స్లాబు నుంచి నీరు పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ క్షణాన కూలుతుందోననే భయంతో కొందరు ఇండ్లు ఖాళీ చేసి వెళ్లిపోతున్నారన్నారు. తమకూ డబుల్‌బెడ్రూం నిర్మించి ఇవ్వాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే అధికారులతో కలిసి ఇండ్లను సందర్శించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన వారితో పేర్కొన్నారు. కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, నాయకులు గజ్జెల శ్రీను, శివకుమార్, సురేశ్, వినోద్, రమణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్‌కతా వైద్యురాలికి న్యాయం చేయాలంటూ ర్యాలీ

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 21: కోల్‌కతా వైద్యురాలిపై అత్యాచారం ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ డిమాండ్ చేశారు. 'జస్టిస్ టు డాక్టర్ మౌమిత' అని నినదిస్తూ బౌద్ధనగర్ వార్డు కార్యాలయం నుంచి వారాసిగూడ చౌరస్తా వరకు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ కొవ్వొత్తులతో వైద్యురాలికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కంది శైలజ మాట్లాడుతూ దారుణానికి పాల్పడిన నిందితులను శిక్షించేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గంగాపురం ఆంజనేయులుగౌడ్, రాజేశ్, డాక్టర్ ఎలిజబెత్, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, వైద్యసిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్, బీఆర్‌ఎస్ శ్రేణులు




## బీఆర్‌ఎస్ నాయకుడికి పరామర్శ


సత్యనారాయణను పరామర్శిస్తున్న ఆలకుంట హరి

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 21: ఇటీవల అనారోగ్యానికి గురైన తార్నాక డివిజన్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సత్యనారాయణయాదవ్‌ను బీఆర్‌ఎస్ యువజన విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆలకుంట హరి బుధవారం పరామర్శించారు. కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆయన డిశ్చార్జి అయి ఇంటికి చేరుకున్నారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. హరి మాట్లాడుతూ సత్యనారాయణ త్వరగా కోలుకోవాలన్నారు. 2001 నుంచి బీఆర్‌ఎస్‌లో సత్యనారాయణతో పాటు ఆయన కుమారులు చురుకైన పాత్ర పోషించారని గుర్తుచేశారు. పరామర్శించిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు బలరాం, సాయియాదవ్, జనార్దన్, మహేశ్ తదితరులు ఉన్నారు.

## తార్నాకలో పర్యటించిన డిప్యూటీ మేయర్


చెట్లను పరిశీలిస్తున్న నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 21: తార్నాక డివిజన్ పరిధిలో నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి బుధవారం పర్యటించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పెద్ద పెద్ద వృక్షాలు నేలకూలగా, మరికొన్ని కుంగిపోయాయి. ప్రజల భద్రత దృష్టిలో ఉంచుకొని డిప్యూటీ మేయర్ చొరవ తీసుకొని, అధికారులతో కలిసి వాటిని పరిశీలించారు. విద్యుత్ దీపాలు, వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగింపజేశారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించాలి


శ్రీనివాస్‌నగర్ జలమండలి కార్యాలయంలో అధికారులతో సమావేశమైన కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, ఆగస్టు 21: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని సమస్యలను అధికారులు పరిష్కరించాలని కార్పొరేటర్ హేమ అన్నారు. బుధవారం శ్రీనివాస్‌నగర్ వాటర్ వర్క్స్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. బస్తీలో నెలకొన్న సమస్యలను అధికారులకు వివరించారు. లోప్రెజర్, ఓవర్ ఫ్లో, మ్యాన్‌హోల్స్ పర్యవేక్షణ సరిగ్గా లేదని ఫిర్యాదులు ఎక్కువగా అందుతున్నాయని అధికారులను ప్రశ్నించారు. వాటర్ వర్క్స్ శాఖకు రెండేండ్లు సరిపడా ఇచ్చిన నిధులు పూర్తి అయ్యాయని మళ్లీ నిధుల కోసం ప్రపోజల్స్ పెట్టామని, నిధులు మంజూరు కాగానే చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రియాంక, బీఆర్‌ఎస్ నాయకులు జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

### తీరనున్న తాగునీటి కష్టాలు


కంటోన్మెంట్‌లో తాగునీటి సమస్యపై సీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్

మారేడ్‌పల్లి, ఆగస్టు 21: కంటోన్మెంట్ ప్రజలకు ఇక నుంచి తాగునీటి కష్టాలు తీరనున్నాయని, పెరిగిన జనాభాకు అనుగుణంగా అదనపు నీటి విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కంటోన్మెంట్ ముఖ్యనాయకులతో కలిసి తాగునీటి సమస్య పై వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన సీఎం జనాభాకు అనుగుణంగా నీటి సరఫరా చేయాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రస్తుతం రోజుకు 6.0 మిలియన్ గ్యాలన్ల (ఎంజీడీ) నీటిని మాత్రమే విడుదల చేస్తున్నారని, ఇక నుంచి ప్రతిరోజు 7.0 మిలియన్ గ్యాలన్ల నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. దీంతో అన్ని బస్తీలు, కాలనీల్లో రోజు విడిచి రోజు నీటి సరఫరా చేసే అవకాశం ఉందన్నారు. ఎలాంటి అదనపు చార్జీల భారం లేకుండా నీటి విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. సీఎంను కలిసిన వారిలో నాయకులు బద్రినాథ్‌యాదవ్, సంకి రవీందర్, నర్సింగ్‌రావు, శ్యాంసన్‌రాజు, అనిల్‌కుమార్, పెద్దాల నర్సింహ, నాగేశ్ తదితరులు ఉన్నారు.

### 6న ఎంబీఏ మొదటి సెమిస్టర్ ఐటీ కంప్యూటర్ ప్రాక్టికల్

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 21: ఎంబీఏ మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ ఐటీ కంప్యూటర్ ప్రాక్టికల్ (ల్యాబ్) పరీక్షలను వచ్చే నెల 6న నిర్వహించనున్నట్లు మేనేజ్‌మెంట్ విభాగం హెడ్ ప్రొఫెసర్ వి.సుధ ఒక ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్‌లోని సీఎస్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పీజీ స్టడీస్‌లో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి తమ హాల్ టికెట్లతో సహా ఉదయం తొమ్మిదిన్నర గంటలకు చేరుకోవాలని సూచించారు.

## మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు వ్యాయామం

అడ్డగుట్ట/బన్సీలాల్‌పేట్, ఆగస్టు 21: మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు వ్యాయామం అవసరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం మెట్టుగూడ కేశవ్‌నగర్ మైదానంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మారిన జీవశైలి వల్ల ప్రజలు శారీరక శ్రమలేకుండా అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. వ్యాయమం చేసుకోవడానికి ఓపెన్ జిమ్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. సికింద్రాబాద్ పరిధిలో 40 జీహెచ్‌ఎంసీ పార్కుల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మంచి ఆహారం, వ్యాయమంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగాపాణి, అధికార ప్రతినిధి శారద, సీహెచ్ కన్నాభిరాం, మేకల చంద్రశేఖరరావు, కృష్ణమూర్తి, ప్రభుగుప్తా, శ్రీధర్, రాజేశ్, రాజేశ్వరి, అల్లాడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**పద్మారావునగర్‌లో..**

పద్మారావునగర్‌లోని జీహెచ్‌ఎంసీ పార్కులో గెయిల్ సంస్థ సీఎస్ఆర్‌లో భాగంగా సమకూర్చిన ఓపెన్ జిమ్‌ను ఆయన ప్రారంభించారు.


పద్మారావునగర్ పార్కులో ఓపెన్ జిమ్ ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

కార్యక్రమంలో బేగంపేట్ సర్కిల్ డీసీ సమ్మయ్య, పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడి బాల్‌రెడ్డి, కార్యదర్శి లయిక్ బాబా, ఉపాధ్యక్షుడు చక్రధర్‌యాదవ్, సలహాదారుడు ఇ.చంద్రశేఖర్, జీకే రావు, బీజేపీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు బి.శ్యామ్‌సుందర్‌గౌడ్, టి.రాజశేఖర్‌రెడ్డి, హరినాథ్, ఉమేశ్, రాజు, అమర్‌నాథ్, సురేశ్ పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ర్యాలీ

మారేడ్‌పల్లి, ఆగస్టు 21: మహిళా ఉద్యోగులపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డిమాండ్ చేసింది. మజ్దూర్ యూనియన్ కార్యాలయం నుంచి లేఖ భవన్, రైల్ నిర్మాణ్ భవన్, హైద్రాబాద్ డివిజన్, సంచాలన్ భవన్ మీదుగా రైల్ నిలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ట్రైని డ్యూటీ డాక్టర్‌పై దాడి చేసిన వారి పై కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు మాట్లాడుతూ సమాజంలో సేవ చేస్తున్న మహిళలపై దాడులు చేయడం దారుణమని, ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జోనల్ మహిళా కోఆర్డినేటర్, జోనల్ కోశాధికారి సరోజినిరెడ్డి, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఉదయ భాస్కర్, డివిజనల్ సెక్రటరీలు రవీందర్, సంజీవయ్య, కృష్ణ, బుచ్చిరెడ్డి, డివిజనల్ ప్రెసిడెంట్లు ఖాజాబాబా, వరప్రసాద్, మంజులత, అసిస్టెంట్ డివిజనల్ సెక్రటరీలు నాగలక్ష్మి, బ్రిజిత పీటర్స్, రమాదేవి, జోనల్ కోఆర్డినేటర్లు విజయశీల, రాధిక, రాధ తదితరులు పాల్గొన్నారు.


మహిళా ఉద్యోగులు, సిబ్బందితో కలిసి ర్యాలీలో పాల్గొన్న మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ సీహెచ్ శంకర్‌రావు



సనత్‌నగర్‌లోని నాగరాజరాజేశ్వరి అమ్మవారి 32వ వార్షికోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆలయ చైర్మన్ కొలను బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి విశేష పూజలు జరిగాయి. అనంతరం అన్నప్రసాద వితరణలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకల్లో బీఆర్‌ఎస్ నాయకులు దాడి ప్రవీణ్‌రెడ్డి, జి.రాజు, పీయూష్‌గుప్తా, బుచ్చిలింగం తదితరులు పాల్గొన్నారు. – అమీర్‌పేట్

## అనారోగ్యంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, ఆగస్టు 21: అనారోగ్యంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గౌడవెళ్లి రైల్వే స్టేషన్‌లోని పుట్‌ఓవర్ బ్రిడ్జి వద్ద బుధవారం ఓ గుర్తుతెలియన వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే అంబులెన్స్ సిబ్బంది వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించగా అప్పటికే మృతి చెందినట్టు వారు నిర్ధారించారు. సికిద్రాబాద్ రైల్వే పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వయసు సుమారు 40–45 ఏండ్లు ఉంటాయని, ఒంటి పై నలుపు రంగు ఫ్యాంట్, నలుపు, తెలుపు రంగు చొక్కా ధరించి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడి సంబంధికులు 87126 58581, 87125 68516 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

### గుర్తుతెలియని మృతదేహం లభ్యం

అడ్డగుట్ట, ఆగస్టు 21: గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై బాల్‌రాజ్ కథనం ప్రకారం సుమారు 45 నుంచి 50 ఏండ్ల మధ్య వయసు గల ఓ వ్యక్తి బోయిగూడ మెట్రోపిల్లర్ నం.1015 నిస్సహాయస్థితిలో పడి ఉన్నాడని బుధవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో డయల్ 100కు సమాచారం వచ్చింది. దీంతో వెంటనే చిలకలగూడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చూడగా అప్పటికే మృతిచెందినట్లు తెలిసింది. ఎవరికైనా సదరు వ్యక్తి వివరాలు తెలిస్తే చిలకలగూడ పోలీసులకు సమాచారం అందించాలని, 87126 61252, 87126 61050 నంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

### నేడు ఓయూలో 'స్పేస్ ఆన్ వీల్స్' ఎగ్జిబిషన్

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 21: జాతీయ అంతరిక్ష దినోత్సవం ఆధ్వర్యంలో ఓయూ ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'స్పేస్ ఆన్ వీల్స్'పేరుతో గురువారం ఎగ్జిబిషన్‌ను నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రునిపై కాలుమోపిన నాలుగో దేశంగా, చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగిడిన మొదటి దేశంగా భారతదేశం గతేడాది ఆగస్టు 23న రికార్డు సృష్టించిందని అన్నారు. ఈ ఘనతను పురస్కరించుకొని ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవంగా కేంద్రప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. ఈనేపథ్యంలో ఇస్రో, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సహకారంతో నిర్వహించనున్న ఎగ్జిబిషన్‌లో రాకెట్లు, లాంచ్ వెహికిల్స్, శాటిలైట్స్ మోడళ్లను ప్రదర్శించనున్నట్లు వివరించారు. ప్రదర్శన ఈసీఈ విభాగంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు.

### అదానీ అక్రమ ఆస్తులను జాతీయం చేయాలి

హిమాయత్ నగర్: అదానీ అక్రమ ఆస్తులను గుర్తించి జాతీయం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గస భ్యుడు వీఎస్ బోస్ బుధవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదానీ వ్యాపార లావాదేవీలు అధిక శాతం అక్రమమే అన్నారు. 2014కు ముందు పరిశ్రమ రంగంలో ఆయన స్థానం చివర ఉండేదని, మోదీ సహకారంతో ప్రపంచ కుబేరుల్లో ఒకడిగా స్థానం సంపాదించుకున్నాడని తెలిపారు. హిండెన్‌బర్గ్ నివేదికతో ఆయన బండారం బహిర్గతం అయ్యిందన్నారు.

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT BODHAN**
**I.A.No. 103 OF 2024 in I.A. No. 249 OF 2015 in O.S.No. 49 of 2008**

**Between:**
**Smt. Doddapaneni Sampoorna** ... Petitioner/Plaintiff/DHR
V/s
Yelamanchi Subramaneshwar Rao & others ... Respondents/Defendants

To
**Kothapally Satish Babu** S/o Satyanarayana, aged 27 years, Occup: Private employee, C/o H.No. 7-2-1087/A/182, T.Subba Rayudu, Raja Rajeshwarinagar, Sanathnagar, Hyderabad. Cell No. 8341355054.

That the Petitoner/DHR filed the above I.A. before this court with a request to direct the Tahsildar Varni to change the Registration in Sy.No. 318/1A1/2 in spite of 318/1A1/1 an extent of 14.60 guntas in "B" schedule property. The above case is stand posted on 27.08.2024 for your appearance before the Senior civil judge court Bodhan. Therefore you are hereby directed to appear before the above court on or before 27.08.2024 at 10.30 AM either personally or through pleader if you fail to appear the matter will be heard exparte and decided on merits in your absence.

By Order of the Court
Sd/- **K. Subba Rao,** Advocate, Bodhan, Cell No. 9440004201